W W W.EPAPER.MAHADAILY.COM


# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

4-6-2025





## విభజన ప్రక్రియ ప్రారంభం

- డివిజన్ల ముసాయిదా విడుదల
- ఏదులాపురం మున్సిపాలిటీలో 32 డివిజన్లు
- అభ్యంతరాలకు ఐదు రోజులు గడువు
- మున్సిపాలిటీ కమిషనర్ శ్రీ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి

ఏదులాపురం కొత్తగా మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిన నేపథ్యంలో, పాలన సౌలభ్యం కోసం 32 డివిజన్లుగా విభజనకు సంబంధించి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మం గళవారం నాడు విలేకరుల సమావేశంలో డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.

05



## పరవళ్ళు తొక్కనున్న గోదావరి

- యుద్ధ ప్రాతిపదికన రాజీవ్ లింక్ కెనాల్ పనులు
- ఈనెల 10లోగా పూర్తిచేయాలని మంత్రి “తుమ్మల”ఆదేశం
- 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళిక
- సాగర్ నీటి కంటే ముందుగా గోదావరి జలాలు
- రైతు సంక్షేమానికి “మంత్రి తుమ్మల” కృషి
- నార్లు పోసే సమయానికి నీటి విడుదలకు సన్నాహాలు
- రెండు పంటలకు నీరిచ్చేలా ప్రభుత్వ కృషి
- వైరా,సత్తుపల్లి,అశ్వరావుపేట, మధిర నియోజకవర్గాలకు సాగు, త్రాగునీరు
- మంత్రి తుమ్మల కల సాకారం దిశగా అడుగులు
- లింక్ కెనాల్ పనులు పరిశీలించిన మంత్రి “తుమ్మల”.

02



## సింగరేణి భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం

- అన్ని ఏరియాల్లోనూ నూతన గనుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు
- నూతన గనులు లేకపోతే భవిషత్తు ఉండదు...!
- కంపెనీ అభివృద్ధికి ప్రతీ ఏరియా జీఎం ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఉత్పత్తి, నాణ్యత, బొగ్గు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ఉద్యోగుల, అధికారుల పని గంటలపై, క్రమశిక్షణపై శ్రద్ధ వహించాలి
- ఆయా ఏరియాల ప్రస్తుత , భవిష్యత్ ప్రాజెక్టులపై జీఎంలకు సీఎండీ బలరాం

09

# భూ భారతి దేశానికే తలమానికం

ఖమ్మం, మహా

## ఆగస్టు 15 నాటికి రైతులకు భూ భద్రత కల్పిస్తాం

మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు

- నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ
- ఎర్రుపాలెం మండలం ములుగు మాడు గ్రామంలో భూ భారతి సర్వే, రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి



“మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు. దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

02



# భూ భారతి చట్టం దేశానికే తలమానికం

- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఆగస్టు 15 నాటికి భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూ భద్రత కల్పిస్తాం
- మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు
- నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ
- ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం, మహా:** దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నక్షాలు లేకుండా మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు. దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెలంగాణ టెనెన్సీ యాక్ట్ 1950 ద్వారా పేదలకు భూ హక్కులను కల్పించామని , 1971 ఆర్.ఓ.ఆర్. చట్టం, 1973 భూ సంస్కరణల కారణంగా రైతులకు చాలా మేలు జరిగిందని, ఈ చట్టాల కారణంగా భూమి లేని నిరుపేదలకు మిగులు భూమి పంపిణీ చేసి వారికి గౌరవం కల్పించామని అన్నారు. 2020 సంవత్సరంలో వచ్చిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని, భూమి హక్కులు లేకపోయినా అదనంగా పాస్ పుస్తకాలు అందించడం, గత చట్టాల వల్ల వచ్చిన భూ హక్కులను కాల రాస్తూ మరొకరి పేరు మీద భూములు ఎక్కించడం వంటి అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని అన్నారు. మార్పులు, చేర్పులు చేసేందుకు రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి అవకాశం లేకుండా గత ప్రభుత్వం చట్టం తీసుకుని వచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఉపయోగ పడే విధంగా అందరి సలహాలు స్వీకరించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాలు పేదలకు అసైన్డ్ చేస్తూ పంపిణీ చేయడం జరిగిందని, ధరణి లో ఇట్టి భూములను పార్ట్ బీ లో పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని, అర్హులైన వారికి భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మిగులు భూములను ఇంటి పట్టాల పంపిణీ, భూ పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశ పెడ్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

## పేదల చట్టం భూభారతి

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభిలాష మేరకు ప్రభుత్వం పాలన అందించాలనే లక్ష్యంతో, గత పాలకులు ప్రజలపై రుద్దిన ధరణి చట్టం వల్ల రైతులు, ఆసాములు పడిన ఇబ్బందులు తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను స్టడీ చేసి భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రవేశ పెట్టిందని అన్నారు. భూ భారతి చట్టం అమలు ప్రజలపై ఎటువంటి ప్రభావం ఉంటుందో గమనించాలని ముందస్తుగా నాలుగు మండలాలను, రెండో విడతలో ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజల నుంచి ఒక రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా వారికి ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, పేదలకు చుట్టంగా భూ భారతి చట్టం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఆగస్టు 15 నాటికి ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు భద్రత కల్పిస్తామని అన్నారు.







## రైతు ఇబ్బంది పడకుండా ఉండేందుకే భూ భారతి

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పట్టాపాస్ పుస్తకాలలో ఉన్న తప్పుల కారణంగా రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న తక్కువ విస్తీర్ణం భూమికి కూడా కొన్ని చోట్ల పట్టాలలో వేల ఎకరాలు ఉన్నట్లు ఉందని, దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని మంత్రి తెలిపారు. భూముల ధరలు పెరిగిపోవడం వల్ల అన్నదమ్ములు, స్నేహితుల మధ్య కూడా గొడవలు జరిగి హత్యల వరకు దారి తీస్తున్నాయని, వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, మన శక్తి మేరకు వేగవంతంగా సర్వే చేసి నిఖార్సైన రికార్డులు తయారు చేస్తామని అన్నారు.

# మహెూన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు

- ప్రతి ఒక్కరికి రెండు గేదెలు
- సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన పనిలేదు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం,మహా:** మధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని, అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ట కార్యాచరణ తో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యుఓ విజయలక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో మున్సిపల్ శాఖ స్పెషల్ డ్రైవ్



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పలు డివిజన్లలో శుభ్రత, వీధిలైట్లు, కాలువ శుభ్రపరిచే పనుల్లో చురుగ్గా వ్యవహరిస్తోంది. 45వ డివిజన్‌లో ఓల్డ్ బస్ స్టాండ్ వెనుక రోడ్డుపై బిల్డింగ్ వాష్ మేటీరియల్, ఇసుక, చెత్త వేయించిన ముగ్గురు ఇంటి యజమానులకు మున్సిపల్ అధికారులు ఫైన్ విధించారు. బిల్డింగ్ మాలినీయం వేసినందుకు ?2,500, చెత్త కోసం ?1,000, ఇసుక పోసినందుకు ?3,000 ఫైన్ లు విధించి మొత్తం ?6,500 వసూలు చేశారు. ఇక 15, 16, 27, 38వ డివిజన్లలో పనిచేయని వీధిలైట్లను అధికారులు చెక్ చేసి, మరమ్మత్తు చేయాల్సిన వాటిని రిపేర్ చేస్తూ, పూర్తిగా పనిచేయని లైట్ల స్థానంలో కొత్త లైట్లు అమర్చుతున్నారు. అలాగే 13వ డివిజన్ శ్రీనగర్ కాలనీ రోడ్ నం.7లో గ్యాంగ్ వర్క్ పెట్టి కాలువలో పూడికతీత పనులు, రోడ్డుకెంగలిన పిచ్చిమొక్కల తొలగింపు పనులు చేపట్టారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న పనులను అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, హార్టికల్చర్ ఆఫీసర్, సానిటరీ సూపర్వైజర్‌లు, స్థానిక కార్పొరేటర్ పర్యవేక్షించారు.

## ఘనంగా హరీష్‌రావు జన్మదిన వేడుకలు

**ఖమ్మం సిటీ, మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఎంపీ రవిచంద్ర తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల స్మృతివనంలో మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు "హ్యాపీ బర్త్ డే టీహెచ్ఆర్" కేక్ కట్ చేసి ఈ వేడుకలు జరిపారు.ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేసి "హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే హరీషన్న హ్యాపీ బర్త్ డే","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అంటూ నినాదాలు చేశారు.



## అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు

**ముదిగొండ జూన్ 3 మహా:** బక్రీద్ పండుగ సందర్భంగా పశువులను అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వడ్డేపల్లి మురళి హెచ్చరించారు. మండలపరిధిలో వల్లభిలో తెలంగాణ,ఆంధ్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద మంగళవారం సిఐ ఆదేశాల మేరకు పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలి తప్ప చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాల నుండి



రాకపోకలు కొనసాగిస్తున్న వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈకార్య క్రమంలో ఎస్సై డి అనంతరాములు,ట్రైని ఆర్ఎస్ఐ శ్రావణ్,ఏఎస్ఐ వై సాంబశివరావు సిబ్బంది పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# శుభ్రతపై ప్రత్యేక దృష్టి

## వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కమిషనర్ పర్యటన




**ఖమ్మం, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరాన్ని శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణంగా మార్చే దిశగా ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేసుకోవాలనిఅన్నారు. పర్యటనలో భాగంగా కమిషనర్ డ్రై క్లీనింగ్, బుష్ కట్టింగ్, ఓపెన్ ప్లాట్ క్లీనింగ్, మరియు దోమల నివారణ చర్యలు చేపట్టాలన్న అధికారులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ప్రజలు నివసించే ప్రాంతాల్లో దోమల పెరుగుదల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడ నీరు నిలిచే అవకాశమున్నా వెంటనే తొలగించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే విజ్ఞప్తి కూడా చేశారు. ఎక్కడ. నీళ్లు ఆగేలా ఉన్నా అక్కడ దోమల చేరకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ క్రమంలో 13వ, 21వ, 37వ 50వ డివిజన్లలో ప్రత్యేకంగా 20 మంది వర్కర్లతో గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి ఈ బృందాలకు ఒక ట్రాక్టర్, ఒక జెసిపి అవసరమైన పరికరాన్ని అందించి. కాలువల పూడిక తీయడం, చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి పనులు చేపడుతున్నారు. ఈ శుభ్రత కార్యక్రమాన్ని మేయర్ , అసిస్టెంట్ కమిషనర్ , మరియు హార్టికల్చర్ ఆఫీసర్, స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో ఎటువంటి అలసత్వం తగదని, తమ విధులను సక్రమంగా నిర్వర్తించని సిబ్బంది పై తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ గారు పేర్కొన్నారు.

## భూ భారతితో రైతులకు మేలు



**దమ్మపేట ,జూన్ 3 మహా :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవిన్యూ చట్టాన్ని పంచాయతీ స్థాయిలో నుండే రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించే బృహత్తర కార్యక్రమాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమక్షంలో మంగళవారం అంకురార్పణ చేశారు. మండల తహశీల్దార్ భగవాన్ రెడ్డి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రాచూరుపల్లి పంచాయతీ లో రెవిన్యూ సదస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న అనేక భూ సమస్యలను ఈ భూభారతి రెవిన్యూ చట్టం ద్వారా శాశ్వతంగా పరిష్కరించబడతాయని అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ముందుగా పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపికైన మండలాల్లో మాత్రమే జూన్ 3 నుండి 20 వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయబడినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు తమ భూ సమస్యలను నేరుగా వచ్చి ధరఖాస్తుల రూపంలో అందించి సత్వర పరిష్కారం పొందవచ్చు నంటూ సూచించారు. అదే విదంగా పంచాయతీ లో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ళకోసం ధరఖాస్తులను చేసి ,అందని వారు అధైర్య పడొద్దని ,రెండవ లిస్ట్ లో తప్పనిసరి గా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి ,డిప్యూటీ తహసిల్దార్ వాణి ,ఆర్ఐలు వీరస్వామి ,భిక్షమయ్య,సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు ,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ ,పిఏసీఎస్ చైర్మన్ ఎల్లిన రాఘువరావు , జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి , శ్రీరాముల ప్రసాద్ , సోయం మల్లికార్జునరావు , బుద్దే కోటేశ్వరరావు ,రావు గంగాధరరావు ,చీకటి శ్రీనివాసరావు ,చిన్నశెట్టి యుగంధర్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5న గాయత్రీ ఆశ్రమ 24వ వార్షికోత్సవం



**దమ్మపేట ,జూన్ 3 మహా:** జూన్ 5 గురువారం నాడు స్థానిక గాయత్రీ ఆశ్రమం 24 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రేమ్ సుస్థిర మూర్తీజీ మంగళవారం తెలిపారు. ఉదయం 5 గంటలనుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు జరుపనున్నారు. 8గంటలనుండి ప్రత్యేకంగా హెూమాలు , అరుణాచలేశ్వర స్వామి ,అవతార్ గురు బాబాజీ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం మద్యాహ్నం అన్నప్రసాద వితరణ ,గ్రామ పెద్దలచే సూక్ష్మ సందేశాలు ,సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఏర్పాట్లు చేయనైనదని మూర్తీజీ తెలిపారు. ప్రతి ఒక్కరూ వార్షికోత్సవ విజయానికి సహకరించగలరని ,అమ్మ వారి కృపాకటాక్షాలను పొందాలని కోరారు.

# చింతకాని, ఖమ్మం నూతన బస్సు మార్గం ప్రారంభం



**చింతకాని, మహా:** చింతకాని మండల ప్రజలకు గుడ్‌న్యూస్. జిల్లాకేంద్రం ఖమ్మం వెళ్లే నూతన ఆర్టీసీ బస్సు సేవలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ముఖ్యంగా మహిళలు, ఈ సౌకర్యాన్ని ఘనంగా స్వాగతించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో ప్రారంభమైన ఈ రవాణా సౌకర్యం ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న నేపథ్యంలో, ఇది మహిళా శ్రేయస్సుకు దోహదపడే నిర్ణయంగా స్థానికులు అభినందిస్తున్నారు. మండల అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు చింతకాని మండల కేంద్రం నుండి ఖమ్మం వరకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు మంగళవారం ప్రారంభమైంది. ఈ బస్సును ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ దినేష్, చింతకాని తహశీల్దార్ కూరపాటి అనంతరాజు, ఎస్సై ఎస్.కె. నాగుల మీరా లు కలిసి ప్రారంభించారు. మొదటి ట్రిప్‌నే స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించిన వారు, ప్రజల అవసరాల దృష్ట్యా ఈ చర్య తీసుకున్నామని వివరించారు. ఈ సందర్భంగా డీఎం దినేష్ మాట్లాడుతూ, “మహిళలకు ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం ఎంతగానో ఉపయోగపడుతోంది. ఇప్పుడు చింతకాని మండల మహిళలు కూడా ఖమ్మం వెళ్లే బస్సు సౌకర్యం ద్వారా ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చు” అని తెలిపారు. తహశీల్దార్ అనంతరాజు మాట్లాడుతూ, ప్రజల అవసరాలు గుర్తించి భట్టి విక్రమార్క తక్షణ స్పందన ఇచ్చారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కరరావు గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున్, కన్నెబోయిన గోపి, ఎస్కే మజీద్, దేవాలయ కమిటీ చైర్మన్ ఎడ్లపల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు ఓర్సు వీరభద్రం, ఎస్కే కాసిం, బండి సైదేశ్వరరావు, సీపీఐ నాయకులు జమ్మల జితేందర్ రెడ్డి, మండల సీపీఐ కార్యదర్శి పి.మల్లికార్జునరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్కే, ఆలస్యం శంకరరావు, పాపినేని అవినాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నాయకులు బస్సులో ప్రయాణిస్తూ ఈ కొత్త మార్గాన్ని పరిశీలించారు.

FOLLOW: @ANNTELUGU
4-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఆయిల్ ఫామ్‌హబ్‌గా ఉమ్మడి ఖమ్మంజిల్లాను తీర్చిదిద్దాలి

**దమ్మపేట ,జూన్ 3 మహా:** తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వచ్చే పంటల వైపు రైతులు అధిక ఆశక్తి ని కనబరుస్తున్నారని ,అందుకే పామాయిల్ పంట ను ప్రోత్సహించే క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ను పామాయిల్ సాగు హబ్ గా కేంద్రీకరించాలని వ్యవసాయ శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. మండలంలోని గండుగులపల్లి తన నివాసంలో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం నియోజకవర్గ వ్యవసాయ శాఖాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత పెరుగుతున్న క్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆయిల్ ఫామ్ పంట హబ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాఖ అధికారులు నడుం బిగించాలని అన్నారు.మెట్ట ప్రాంతాల్లో ఈ పంటకు అనుకూల వాతావరణం ఉండటంతో, రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించాలని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి రైతుకు ఆయిల్ ఫామ్ మొక్కలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో సాగవుతున్న ఆయిల్ ఫామ్ పంటను చూసి రాష్ట్రం మొత్తం ఆశ్చర్యపోవాలనీ. ఇది కేవలం సాగు కాదు, భవిష్యత్తు రైతుకు స్థిర ఆదాయం పంటగా మారాలని అన్నారు. రైతులకు ఆయిల్ ఫామ్ యొక్క పంట గురించి వివరించాలని ముఖ్యంగా 25%-%30 ఏళ్ల జీవిత కాలం కలిగిన లాంగ్‌టర్మ్ పంట అని తెలియజేయాలని,ఇతర నూనె పంటల కంటే మూడు రెట్లు అధిక దిగుబడి,నీటి వినియోగం,వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు శ్రేష్ఠమైన మార్గం,ప్రభుత్వ ప్రోత్సాహం లాంటి ముఖ్యమైన విషయాలు తెలపాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులను ప్రోత్సహించాలని ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ స్థాయి వ్యవసాయ అధికారులతో పాటుగా ఏ .అరుణ్ బాబు మండల వ్యవసాయ అధికారి ములకలపల్లి, జి .వినయ్ వ్యవసాయ అధికారి చంద్రుగుండ, జి .అనూష అన్నపురెడ్డిపల్లి వ్యవసాయ అధికారి ,శివరాం ప్రసాద్ వ్యవసాయ అధికారి అశ్వరావుపేట, పి రవికుమార్ సహాయవ్యవసాయ సంచాలకులు అశ్వరావుపేట, వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్,అను బాబు శ్రీనివాస్,కేశవరావు,రమేష్ మనోహర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే సాధ్యం



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 3 (మహా):** ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి, కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 6 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు. మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.

# విభజన ప్రక్రియ ప్రారంభం

- డివిజన్ల ముసాయిదా విడుదల
- ఏదులాపురం మున్సిపాలిటీలో 32 డివిజన్లు
- అభ్యంతరాలకు ఐదు రోజులు గడువు
- మున్సిపాలిటీ కమిషనర్ శ్రీ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, మహా:** ఏదులాపురం కొత్తగా మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిన నేపథ్యంలో, పాలన సౌలభ్యం కోసం 32 డివిజన్లుగా విభజనకు సంబంధించి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ప్రజాప్రతినిధులకు సమర్పణ, అభ్యంతరాల స్వీకరణ, క్షేత్రస్థాయిలో పరిశీలన, రాష్ట్ర అధికారుల ఆమోదం వరకు అన్ని దశల సమయపట్టికను ప్రకటించారు. ప్రజలు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలను సమయపూర్వకంగా తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ అధికారి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కీలక ప్రకటన చేశారు. ఏదులాపురం కొత్త మున్సిపాలిటీలో మొత్తం 32 డివిజన్లుగా విభజన చేపట్టారని, ఈ మేరకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వం 12 పంచాయతీల సమాహారంతో మున్సిపాలిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో తాజా విభజన చేపట్టడం జరిగిందని వివరించారు. పాలనా పటిమను పెంచేందుకు బీఎల్‌ఓల సహకారంతో నిర్వహించిన క్షేత్రస్థాయిలో సర్వే ఆధారంగా ఈ విభజనను రూపుదిద్దినట్టు కమిషనర్ వెల్లడించారు. డ్రాఫ్ట్‌లో ప్రతిపాదించిన డివిజన్లతో పాటు, మున్సిపాలిటీ మాప్‌ను కూడా తయారు చేశామని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు నోటిఫికేషన్‌ను అధికారికంగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు జూన్ 4వ తేదీన పంపించనున్నట్టు తెలిపారు.

## అభ్యంతరాలకు సమయం

జూన్ 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రజల అభ్యంతరాలు, సూచనలను స్వీకరించనున్నట్లు తెలిపారు. పౌరులు తమ అభిప్రాయాలను మున్సిపాలిటీ కార్యాలయం లో అధికారికంగా దరఖాస్తుల రూపంలో తెలియజేయొచ్చని ఆయన పేర్కొన్నారు. స్వీకరించిన ఫిర్యాదులను జూన్ 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మళ్లీ స్థల పరిశీలన ఆధారంగా పరిశీలించి తుది ముసాయిదాను సిద్ధం చేస్తామని వెల్లడించారు.

## తుది దశలు

తుది ముసాయిదా జూన్ 17న జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు, అనంతరం జూన్ 19న రాష్ట్ర మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ శాఖకు పంపబడుతుందని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఆమోదం లభించిన వెంటనే జూన్ 21న అధికారికంగా డివిజన్ల తుది వివరాలను ప్రకటిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి

ప్రజలకు సమాచారం అందిస్తూ, తమ నివాస ప్రాంతానికి సంబంధించి అభ్యంతరాలు ఉన్న వారు నిర్దేశిత గడువులోగా అభిప్రాయాలు తెలియజేయాలని ఆయన కోరారు. ఇది ప్రజా ప్రతినిధులకు, పౌరులకు సమానంగా వర్తించడంతో, అందరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రజల అభిప్రాయాల మేరకు అవసరమైతే తగిన సవరణలు చేయనున్నట్టు కూడా తెలియజేశారు.

### సంప్రదించవలసిన వివరాలు

**అభ్యంతరాల దాఖలుకు గడువు: జూన్ 5 - జూన్ 11**
**స్వీకరించిన ఫిర్యాదుల పరిశీలన: జూన్ 12 - జూన్ 16**
**తుది ముసాయిదా కలెక్టర్‌కు సమర్పణ: జూన్ 17**
**రాష్ట్ర మున్సిపల్ శాఖకు పంపకం: జూన్ 19**
**తుది అధికారిక వివరాల ప్రకటన: జూన్ 21**

ఈ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రజల భాగస్వామ్యంతో కొనసాగుతుందని మున్సిపాలిటీ అధికారుల మాట. కొత్తగా ఏర్పాటవుతున్న ఏదులాపురం మున్సిపాలిటీలో శాశ్వత అభివృద్ధికి ఈ డివిజన్ల రూపకల్పన కీలకమైనది. అందువల్ల ప్రజల భాగస్వామ్యం ఇప్పుడు అత్యవసరం.

# నష్టాల నివారణకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

**ఖమ్మం, మహా:** విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి) సమావేశంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్డిఆర్ఎఫ్ బృందంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం వరదల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను ఎంపీడీఓలు మండలాల వారీగా, పట్టణాలు, నగరాలలో మున్సిపల్ కమీషనర్లు గుర్తించి అక్కడ ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులు పరిశీలించి రిపోర్ట్ అందించాలని తెలిపారు. జూన్ 15 నుంచి మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, నదీ ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. వర్షాల ఉధృతి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు. వరద ఉధృతి మేరకు ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే హెచ్చరిక ప్రకారం ప్రభావిత మయ్యే సంబంధిత ప్రాంతాల అధికారులు అప్రమత్తం కావాలని, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు పకడ్బందీ వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాద హెచ్చరికలు ఎప్పటికప్పుడు గ్రామ స్థాయికి చేరుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆపద మిత్రలు గ్రామ గ్రూపులలో ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 300 మంది ఆపద మిత్రలకు విపత్తు నిర్వహణ నిమిత్తం 12 రోజుల పాటు శిక్షణ అందించామని, వీరి సహకారంతో ప్రజలకు సహాయ కార్యక్రమాలు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో విపత్తు నిర్వహణ మేనేజ్మెంట్ ప్రణాళిక రూపకల్పనపై ఆపద మిత్రలు, అంగన్వాడి, ఆశా, పంచాయతి కార్యదర్శి, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయ సమావేశం గురువారం నాడు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం నాడు గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, కూలిపోవడానికి



దగ్గరగా ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించి, అక్కడ అవసరమైన బాత్ రూమ్ మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు అవసరం ఉంటే కలెక్టరేట్ ద్వారా కాంటాక్ట్ చేయడం జరుగుతుందని, వరదల పరిస్థితులను కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం వారీగా గజ ఈత గాళ్లను మత్స్యశాఖ అధికారి గుర్తించాలని, ఆ వివరాలను గ్రామ స్థాయికి వాట్సాప్ గ్రూపుల ద్వారా చేర వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పట్టణ పరిధిలో మున్సిపాలిటీలు విపత్తు నిర్వహణకు అవసరమైన బోటు, ఇతర సేఫ్టీ పరికరాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు అవసరమైన పరికరాలు ముందస్తుగానే పెట్టుకోవాలని, వైద్య శాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.

### ప్రతి అధికారి అందుబాటులో ఉండాలి

త్రాగునీటి సరఫరాకు సంబంధించి వరదల సమయంలో ఎటువంటి అంతరాయాలు వస్తాయో, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. జూన్ 15 నుంచి జిల్లాలో నీటి వనరుల స్థితిగతుల వివరాలు కూడా ఎప్పటికప్పుడు అందించాలని, చెరువులకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విపత్తులను దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన శాఖ పరిధిలో సిబ్బంది హెడ్ క్వార్టర్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వల్నరబుల్ ప్రాంతాల్లోనీ ఇండ్లకు ముందస్తుగా జిప్ లాక్ బ్యాగ్ అందించి ముఖ్యమైన సర్టిఫికెట్, కాగితాలు, డబ్బులు, నగలు అందులో భద్రపర్చుకొనే విధంగా తెలియజేయాలని అన్నారు.

# మద్యం మత్తులో వీరంగం....!'

**నేలకొండపల్లి, జూన్ 3 మహా:** మద్యం మత్తులో ఓ వ్యక్తి వీరంగం సృష్టించాడు.... అర్ధ నగ్నంగా రోడ్డు పై పడుకుని హల్చల్ చేశాడు... వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం మండల కేంద్రంలో ఓ వైన్స్ షాపు సమీపంలో ఓ వ్యక్తి మద్యం మత్తులో కూసుమంచి-నేలకొండపల్లి రహదారి పై హల్చల్ చేశాడు. అర్ధనగ్నం గా ప్రదర్శన చేస్తూ....రహదారి పై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులకు అడ్డుగా వచ్చి వీరంగం సృష్టించాడు. దాదాపు గంటన్నర పాటు ప్రయాణికులను ఇబ్బంది పెట్టాడు. రోడ్డు పై ఆరుపులు, కేకలతో పరుగులు పెట్టటంతో పాటు, తనను కొంత మంది ఇబ్బంది పెడుతున్నారని...పలువురు పేర్లు చెబుతూ.. రోడ్డు పై పడుకుని రాకపోకలకు ఆటంకం కలిగించటంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని అదుపులోకి తీసుకున్నారు.



# నాణ్యమైన విత్తనాలు రైతుకు నేస్తం..

**చింతకాని, జూన్ 3 (మహా):** చింతకాని రైతు వేదిక నందు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు రైతు శిక్షణా కేంద్రం జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కే అభిమన్యుడు , రైతు శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం సతీష్, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కరరావు మరియు కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం శాస్త్రవేత్తలు ఎస్.నవీన్ కుమార్ పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా విత్తనాలను ప్రతి గ్రామానికి ముగ్గురు చొప్పున వరి మరియు పెసర విత్తనాలను రైతులకు అందజేయడం జరిగింది. దీని ద్వారా రైతులు నాణ్యమైన విత్తనం మరియు అధిక దిగుబడిని సాధించవచ్చునని వివరించి రైతులకు వ్యవసాయంలో మెలుకువలు మరియు విత్తన జాగ్రత్తల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస , వ్యవసాయ విస్తనాధికారులు ఆయేషా, రాము, తేజ, తాహీయా, కార్తీక్, కళ్యాణి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# రైతులు విత్తనాలు తీసుకునే సమయంలో అప్రమతంగా ఉండాలి

**నేలకొండపల్లి, జులై 3 మహా:** రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో సిద్ధి విత్తనాల ను 43 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు...సీజన్ ప్రారంభమైనందున్న విత్తనాలు కొనుగోలు సమయంలో ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలనే తీసుకొవాలని అన్నారు. కొనుగోలు సమయంలో తీసుకునే ప్రతీ వస్తువు రశీదు తీసుకోవాలని అన్నారు. రశీదులను భద్రపరచాలని సూచించారు. ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాలలో ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయిని హెచ్చరించారు. రైతులకు 50 శాతం సబ్సీడీ పై మండలం లోని రైతులకు 783 క్వింటాల జీలుగులు, 54 -క్వింటాలు జనుము, 5 క్వింటాల పిల్లి పెసర విత్తనాలు మంజూరు . చేసినట్లు తెలిపారు. రైతులు ఫార్మర్ ఐడీ కోరకు వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు అవినాష్, అరవింద్, శిరిషా, రైతు ప్రతినిధులు గుండా బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
4-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పరవళ్లు తొక్కనున్న గోదావరి



## యుద్ధ ప్రాతిపదికన రాజీవ్ లింక్ కెనాల్ పనులు

- ఈనెల 10లోగా పూర్తిచేయాలని మంత్రి "తుమ్మల"ఆదేశం
- 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళిక
- సాగర్ నీటి కంటే ముందుగా గోదావరి జలాలు
- రైతు సంక్షేమానికి "మంత్రి తుమ్మల" కృషి
- నార్లు పోసే సమయానికి నీటి విడుదలకు సన్నాహాలు
- వైరా,సత్తుపల్లి,అశ్వరావుపేట, మధిర నియోజకవర్గాలకు సాగు, త్రాగునీరు
- మంత్రి తుమ్మల కల సాకారం దిశగా అడుగులు
- లింక్ కెనాల్ పనులు పరిశీలించిన మంత్రి "తుమ్మల"

**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలమే లక్ష్యంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ రూపుదిద్దుకుంది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ లో కీలకమైన రాజీవ్ లింక్ కెనాల్ పనులు 7.86 కిలోమీటర్ల కెనాల్ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. చివరగా ఒక కిలోమీటర్ కెనాల్ పనులు వారంలో పూర్తి చేయనున్నారు. అశ్వాపురం పంప్ హౌస్ నుంచి మిగిలిన రెండు పంప్ హౌస్ ల ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు రానున్నాయి. మొదటి పంప్ హౌస్ నుండి 2,3 పంప్ హౌస్ ల వరకు మెయిన్ కెనాల్ లో పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించి , లైనింగ్ పనులు పూర్తి చేసి, 3 పంప్ హౌస్ ల నుండి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా నీటిని అందించాలని మంత్రిగారు ఆదేశించారు. సీతారామ పంపుహౌస్‌లు 1, 2, 3 ద్వారా ఖమ్మం జిల్లాలో గోదావరి పరవళ్ళు తొక్కేలా మంత్రి తుమ్మల పనులకు శ్రీకారం చుట్టారు. సీతారామ ప్రాజెక్ట్ మంత్రి తుమ్మల కల... అది పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి పరవళ్ళ తో సస్యశ్యామలంగా మారుతుంది. లక్షలాది ఎకరాల భూములు పసిడి పచ్చల హారం ధరించనుంది. దీంతో మంత్రి తుమ్మల కల సాకారం కానుంది.



### రాజీవ్ కెనాల్ ద్వారా... 3 నియోజకవర్గాలకు సాగునీరు...

రాజీవ్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలో పలు నియోజకవర్గాలకు సాగు నీరందించేలా పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. గోదావరి జలాల ద్వారా వైరా చెరువు నింపేలా చర్యలు చేపట్టారు. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలలోని ఎన్ఎస్పి ఆయకట్టుకు నీరును అందించేలా ప్రణాళికలు చేశారు. ఈ నెలలో వరి నార్లు పోసే సమయానికి నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు.

### వేగంగా యాతాలకుంట టన్నెల్ పనులు

యాతాలకుంట టన్నెల్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ పనులను పూర్తి చేసి సత్తుపల్లి, అశ్వరావుపేట నియోజకవర్గాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీడు భూములు లేకుండా పచ్చని పైర్లతో తులతూగేలా మంత్రి తుమ్మల అహర్నిశలు శ్రమిస్తున్నారు.

### రెండు నెలల ముందే నీటి విడుదల.. రెండు పంటలకు అవకాశం....

ఖమ్మం జిల్లా రైతులకు సాగర్ జలాల కంటే రెండు నెలల ముందే గోదావరి జలాలను తీసుకురావాలని దృఢ సంకల్పంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం పనిచేస్తున్నారు. కాలువలపై అనునిత్యం తిరుగుతూ పనులు పర్యవేక్షిస్తున్నారు. రాజీవ్ లింక్ కెనాల్ మొత్తం 8.86 మీటర్లు ఉండగా ఇప్పటికే 7.86 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశారు. మిగిలిన కిలోమీటర్ పనులు వారంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. రెండు లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతాంగం సుభిక్షంగా రెండు పంటలు వేసేలా అడుగులు వేస్తున్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు చేస్తున్న కృషిని పనుల పురోగతి వెల్లడిస్తుంది.

### కెనాల్ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల

రాజీవ్ కెనాల్ ( ఏన్కూరు లింకు కాలువ) పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన ఈనెల 10వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యం లేకుండా పనులు శరవేగంగా జరగాలని, 10 తేదీ నాటికి గోదావరి జలాల విడుదలకు సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలని పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు.

# దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 3 (మహా): 2ఇంక్లైన్ పంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్న మొట్టమొదటి సమస్య మంచినీళ్ల సమస్య మన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావుకు చెప్పగానే ఎమ్మెల్యే నిధుల నుంచి తక్షణమే 70 లక్షల రూపాయలు మంజూరు చేసి వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు త్వరగా చేయాలని ఆదేశించారు. అందులో భాగంగా ఈరోజు ఆర్డబ్ల్యూఎస్ ఇఇ, మరియు డిఇ శివయ్య, మరియు ఎఇ లెనిన్ మరియు మున్సిపల్ అధికారులు టూ ఇంక్లైన్ మాజీ సర్పంచ్ నాగేష్, ఉప సర్పంచ్ సింగిరాల రమేష్, పంచాయతీ కార్యదర్శి నర్సదా అందరూ కలిసి వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు స్థలం పరిశీలన చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో త్వరగా పనులు చేయాలని అధికారులు చెప్పారు. అదేవిధంగా 30 లక్షల రూపాయలతో పంచాయతీలో ఉన్న రోడ్లు మరియు డ్రైన్లో కూడా నిధులు కేటాయించారు మన ఎంతగానో ఎదుర్కొంటున్న సమస్య స్మశాన వాటిక రోడ్డు కూడా గౌరవ ఎమ్మెల్యే గారు మంజూరు చేశారు. ఎమ్మెల్యే గెలిచిన మొదటి సంవత్సర కాలంలో 2 ఇంక్లైన్ పంచాయతీకి ఏకకాలంలో



కోటి 20 లక్షల నిధులు కేటాయించారు. అదేవిధంగా 2 ఇంక్లైన్ పంచాయతీకి ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత ఇచ్చి ప్రొసీడింగ్ లెటర్ కూడా ఇప్పించారు. రాజీవ్ వికాస్ లోన్ లో కూడా 2 ఇంక్లైన్ ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తానని 2 ఇంక్లైన్ అంటే నాకు ఎంతో మమకారమని కూనంనేని తెలిపారు. 2 ఇంక్లైన్ సిపిఐ నాయకులు కలిసికట్టుగా పనులు చేసుకుంటారని వారికి అభినందలు చెప్పారు. 2ఇంక్లైన్ పంచాయతీ ప్రజలు తరపున కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావుకు మరియు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషాకు పంచాయతీ ప్రజలతోపాటు 2 ఇంక్లైన్ సిపిఐ పార్టీ నాయకులు 2ఇంక్లైన్ సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శి అంకుష్ , సిపిఐ పార్టీ జిల్లా నాయకులు తుముల శ్రీనివాస్, గద్ద మురళి, సింగిరాల శేఖర్, ఎల్లబోయిన రాములు, కొలిపాక రాజ్ కుమార్, సన్నీ, తుముల శివ, సామల విజయ్, అక్బర్, ఆదినారాయణ, అన్నం దాస్ అశోక్, గుంజపడుగు రవి, గుంజపడుగు రాజేష్. తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్థిక సహాయం

తల్లాడ, జూన్, 03( మహా): తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మిత్రుడి కుటుంబానికి మంగళవారం రూ .20000 ఆర్థిక సహాయం అందజేశారు. తనతో పాటు



చదువుకున్న నిరుపేద కుటుంబానికి చెందిన తొర్లపాటి సంతోష్ భార్య గత రెండు సంవత్సరాల క్రితం మృతి చెందగా అతని కూతురు తొర్లపాటి వర్షిని 9వ తరగతి చదువుతుండగా, వర్షిని పేరుతో రూ.20,000 ఐదు సంవత్సరాలు పాటు ఎస్బిఐ బ్యాంకులో డిపాజిట్ చేయనైనది. తల్లాడ ఎస్బిఐ మేనేజర్ ఫణికుమార్ చేతుల మీదుగా డిపాజిట్ చెక్కును పూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దగ్గుల కరుణాకర్ రెడ్డి, గుడిపల్లి నారాయణ, కో పెల అప్పారావు, నంబూరు శ్రీనివాసరావు, మేడి శ్రీనివాసరావు, బండారు జనార్దన్ రావు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

ఖమ్మం, మహా: బక్రీద్ పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో కులమతాలకు అతీతంగా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ..ప్రశాంత వాతావరణంలో పండుగ



జరుపుకోవాలని అడిషనల్ డీసీపీ ప్రసాదరావు సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పీస్ కమిటీ సభ్యులతో మంగళవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన జిల్లాలో ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అందరూ గౌరవిస్తూ.. సంప్రదాయలనుపాటించాలని అన్నారు.

## రైతులకు ప్రభుత్వ విత్తనాల పంపిణీ

జూలూరుపాడు, జూన్ 3 (మహా): వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వ నాణ్యమైన విత్తనాలను మండల పరిధి కాకర్ల రైతు వేదికలో కొత్తగూడెం డివిజన్ సహాయ



వ్యవసాయ సంచాలకులు యు నరసింహారావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం రైతులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ విత్తనాలను రైతులు పండించి వాటిని మళ్లీ విత్తన అవసరం లేకుండా, వీటినే మళ్లీ విత్తనం గా వాడుకోవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గోపికృష్ణ, విజయభాను, ప్రసాద్, ఎంపి గౌస్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జూలూరుపాడు, జూన్ 3 (మహా): ఆశా డే సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో డిఎంహెచ్ఓ జయలక్ష్మి పాల్గొన్నారు. ఈ



సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ వైద్యశాఖ ఆల్ ప్రోగ్రామ్స్ గురించి వివరించారు. అదేవిధంగా వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించడం జరిగింది. డాక్టర్ బి వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి, మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, సిహెచ్ఓ రత్న కుమార్, రాధిక, ప్రియదర్శిని, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

నేలకొండపల్లి, జూన్ 3 మహా: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని ముజ్జుగూడెం, బైరవునిపల్లి, బోదులబండ, నేలకొండపల్లి, చెన్నారం గ్రామాలలో బుధవారం పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.... రాష్ట్రంలో 20 లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. " తొలి విడతగా 4.50 లక్షల ఇళ్ల ను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్ల ను మంజూరు చేసినట్లు తెలిపారు. శిక్ష ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో ఎవరూ కూడ ఆ భద్రత భావం కు గురికావద్దని సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. పేదోడి సొంతింటి కల నెరవేర్చటం ప్రభుత్వం బాధ్యత అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. రైతులకు మద్దతు ధర, బోనస్ ను అందించిన ఘనత ప్రభుత్వం కు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెనవపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, భద్రయ్య, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, కె.హనుమంతరావు, వంగవీటి నాగేశ్వరరావు, వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, వేగినాటి లక్ష్మినర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో 4 ఏండ్ల చిన్నారి మృతి

మహా, ఖమ్మం రూరల్: రోడ్డు ప్రమాదంలో నాలుగేళ్ల చిన్నారి కోసూరి బృంద మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ క్రాస్ రోడ్డు కు చెందిన కోసూరి అప్పారావు తన మిత్రుడి ఆటోలో ఎదులాపురం నుంచి వరంగల్ క్రాస్ రోడ్ వస్తున్నాడు. ఈ నేపథ్యంలో వెనుక నుంచి వస్తున్న లారీ ఆటో నీ బలంగా ఢీకొట్టడంతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. కాగా మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న చిన్నారి మృతదేహాన్ని సందర్శించారు. అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులను ఓదార్చారు. చిన్నారి మృతితో వారు నివాసం ఉంటున్న ప్రాంతం శోకసంద్రంలో మునిగిపోయింది. ముక్కు పచ్చలారని చిన్నారి మృతిపై పలువురు సైతం కంటతడి పెట్టుకున్నారు.

# సింగరేణి భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 3 (మహా):** సింగరేణి సంస్థలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్ లో చేపట్టబోయే గనుల సాధన కు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధచేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులందరినీ కలుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ... మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు.

ఏరియా జీఎంలతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. కంపెనీ విస్తరణపై అలాగే కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంలో ఏరియా జీఎంలు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు. ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు,



వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ సమీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నూతన గనులు లేకపోతే భవిషత్తు ఉండదు.... అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం కూడా ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి.పి. ఎ.మనోహర్, ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లుపాల్గొన్నారు.

## జోగ్గుగూడేం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా హట్కర్ శంకర్ ఏకగ్రీవం



**కామేపల్లి,మహా:** మండల పరిధిలోని జోగ్గు గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా హట్కర్ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పుల్ సింగ్ ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా హట్కర్ శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన హట్కర్ శంకర్ మాట్లాడుతూ. తనపై నమ్మకంతో అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి




**ఇల్లెందు, మహా:** ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని, మావోయి స్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని కోరుతూ జూన్14న హైదరాబాదులో అఖిలపక్షం ఆధ్వర్యంలో జరుగు మహాధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరిమధుపిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లెందు మండలం కొమరారంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు.ఖనిజ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను, మావోయిస్టును హత మారుస్తున్నారని విమర్శించారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను రద్దుచేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

## ప్రారంభమైన రెవిన్యూ సదస్సులు




**ఇల్లెందు,మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి పోర్టల్ ద్వారా రైతులు భూమి హక్కులు పొందేందుకు మంగళవారం నుండి రెవిన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కౌంటర్ నందు తాసిల్దార్ కోట రవికుమార్ బాధితుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ భూ భారతి ద్వారా అర్హత కలిగిన రైతులకు పట్టాలు ఇతర సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్కడికి వచ్చిన రైతుల భూముల వివరాలను స్వయంగా సిబ్బంది దరఖాస్తు ఫామ్ లో నింపి స్వీకరించారు. అంతేకాకుండా త్వరలో పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన క్యాస్ట్ ఆదాయం సర్టిఫికెట్లు ఫారాలపై తాసిల్దార్ రవికుమార్ రెవిన్యూ సదస్సు లోనే సంతకాలు చేసి దరఖాస్తుదారులకు త్వరగా అందేలా కృషి చేశారు.

## ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



**ఇల్లెందు , మహా:** మాజీ మంత్రివ ర్యులు సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా పురస్కరిం చుకొని ఆలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణఉద్యమ యోధుడు, బంగారు తెలంగాణ నిర్మాణ సైనికులు మాజీ మంత్రి వర్యులు సిద్ధిపేట శాసనస భ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా పురస్కరించుకొని తన్నీరు హరీష్ రావు వీరాభిమాని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా బావ్ సింగ్ నాయక్ భారత రాష్ట్ర సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో హరీష్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.



## అభిమాన నాయకుని రాకతో ఉప్పొంగిన ఆనందం

**తల్లాడ జూన్ 03, ( మహా):** సండ్ర సార్ మాకు నువ్వే కావాలి... మళ్లీ నువ్వే రావాలి.. కారే రావాలి... మా బ్రతుకుల తీరే మారాలి.... అంటూ సండ్రా రాకతో ఉప్పొంగిన ఆనందంతో యువకులు ఆయనను ఆప్యాయంగా కౌగిలించుకొని ఆనంద భాష్పాలతో ఉప్పొంగిపోయారు. అభిమాన నాయకుడు అనుకోకుండా ఇంటికి రావడంతో అవధులు లేని ఆనందంతో యువత కేరింతల కొడుతూ జై సండ్ర జై జై సండ్ర.. అంటూ దిక్కులు పిక్కటిల్లెలా నినదిస్తూ అభిమాన నాయకుని అడుగులో అడుగు వేస్తూ కదం తొక్కి కదిలారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తల్లాడ మండలం గోపాలపేట అన్నారుగూడెం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కొంతసేపు ముచ్చటించి కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ అందరిలో ఒకడిగా ఉంటూ ప్రతి ఒక్కరిని పేరు పేరున ఆప్యాయంగా పలకరిస్తూ రోజంతా ప్రజల మధ్యనే గడిపారు.ఏదేమైనా ప్రజా సమస్యలపై పట్టున్న నాయకుడు సండ్రానేనని ప్రజలు గ్రామాలలో చర్చించుకుంటున్నారు . ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, మండల,గ్రామస్థాయి నాయకులు యువతి యువకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో దిగుబడులు



**మహా, ఖమ్మం రూరల్:** రైతన్నకు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు సరఫరా చేసిన విత్తనాల సంచులను మంగళవారం పొన్నేకల్ రైతువేదిక నందు మద్దులపల్లి కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు రైతులకు విత్తనాలు అందజేశారు. నాణ్యమైన విత్తనం వల్లనే అధిక దిగుబడి సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో విత్తనం లభ్యమగుట రైతులకు మేలు చేస్తుందని తెలిపారు. మేలైన యాజమాన్య పద్ధతులు వాడి అధిక దిగుబడి చేసే రైతులను మార్కెట్ కమిటీ ద్వారా కూడా సన్మానం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సరిత మాట్లాడుతూ.. రెవెన్యూ గ్రామ ప్రాతిపదికన విధాన సంచులను నామమాత్రపు ఫీజు 50 రూపాయలకు ముగ్గురు రైతులకు అందజేయడం జరుగుతుందని, పంటకాలం లో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు కూడా సందర్శిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం రూరల్ మండలం నందు సిద్ధి వరి రకం తో పాటు, ఎమ్ జిజి-385 రకాన్ని కూడా రైతులకు అందజేస్తు, సదరు పంట రకాల గురించి వివరించారు. రైతులు ఈ రకాలను సాగు చేసి గ్రామ స్థాయిలో నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉండేందుకు కృషి చేయాలని కోరడం జరిగినది. నాణ్యమైన విత్తనం వాడడం వలన 10-15 శాతం అధిక దిగుబడి సాధించవచ్చని, సాగు మెళకువలు వాడడం వలన 2-3 సంవత్సరాల వరకు అదే విత్తనాన్ని వాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు మురళి రంగారావు మహేష్ మండల వ్యవసాయ అధికారి శ్రీ జె ఉమా నగేష్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్ కావ్య, హిమబిందు రైతులు తదితరులు పాల్గొన్నారు.